860) బిలహరి

ప|| ఈతడే హరుడు యీతడే యజుడు | ఈతనికి నీ చేతలెంత ఘనమటుగాన ||

చ|| కడుపెక్కు బ్రహ్మాండ కటకములు సుడివడిన | కడుపులో నిడుకొన్న ఘనుడు |
వెడలి పూతకిచంటి విషము తాగిన యంత | వడి తనకు నేమాయ పట్టిబూమెలుగాక ||

చ|| ఎల్లజలధులు మిగిలి యేకమై పబ్బినపు- | డుల్లసిల్లుచు నీతడుండు |

*****************************************************************************************************



*****************************************************************************************************

మల్లాడి యొక రెండు మద్దులు విరచినట్టి | బల్లిదుడవని నిన్ను పరిణమింతురు గాన ||

చ|| తిరువేంకటేశ్వరుడు దేవ దేవోత్తముడు | పరిపూర్ణుడచ్యుతుడభవుడు |
శరణాగతుల రక్షసేయు వాడనుమాట | గురుతుగా తలపోసి కొనియాడాగా వలసె ||